## మెరిట్ స్కాలర్‌షిప్‌కు రాంపల్లి, దమ్మాయిగూడ విద్యార్థుల ఎంపిక

మేడ్చల్ కలెక్టరేట్, మే 25 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు రాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమదగ్ని తెలిపారు. బిందు శ్రీ, రుద్రాక్షిణి, రాధికతోపాటు దమ్మాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రాజు, హరిణి, మనస్విని, గంగసాగర్‌లు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఉప్పల్ సర్కిల్ సీపీఎం కార్యదర్శిగా వెంకన్న



ఉప్పల్, మే 25 : సీపీఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శిగా జె.వెంకన్న ఎన్నికైనారు. ఉప్పల్‌లోని సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వెంకన్నను కార్యదర్శిగా ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నర్సింగ్‌రావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, కార్యదర్శివర్గ సభ్యులు చంద్రశేఖర్, వినోద, సర్కిల్ కమిటీ సభ్యులు అశోక్‌రెడ్డి, గౌస్, భీష్మాచారి, లలిత, పద్మ, కిరణ్, శేషు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చర్లపల్లి, మే 25 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి నుంచి భారీ వాహనాలు వెళ్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కమాన్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శనివారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్ద చర్లపల్లిలో భారీ వాహనాలు తిరగకుండా తగు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా చర్లపల్లిలో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలతోపాటు అంతర్గత రహదారుల నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నామని తెలిపారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, కడియాల బాబు, గిరిబాబు, బొడిగె రాజుగౌడ్, అనిల్‌కుమార్, కోల నరేశ్, రెడ్డినాయక్, మన్‌మోహన్‌రెడ్డి, మురళి, బాల్‌రాజు, కొట్టిరెడ్డి పాల్గొన్నారు.



పెద్దచర్లపల్లిలో కమాన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు





వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ శిల్పారామంలో శనివారం కూచిపూడి నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో శాన్వీరెడ్డి, నిధి, హంసిక, అద్వితి, శ్రీకరి, సాహితి, సమృద్ధి, ఇషా, సమన్వీ, స్ఫూర్తి పాల్గొన్నారు.

- ఉప్పల్





## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం



కుమారస్వామి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, మే 25 : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కిమిడి కుమారస్వామి కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందారు. కాగా.. ఇతనికి బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ ఉండగా మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి .. కుమారస్వామి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి ఎలాంటి ఆపద వచ్చిన తాను ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు దూల్మిట్ట దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

మేడ్చల్ కలెక్టరేట్, మే 25 : ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రెండోరోజు శనివారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలోని 89 సెంటర్లలో ప్రథమ సంవత్సరం 7,725 మందికి 7,083 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 642 మంది గైహాజరు అయ్యారని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 724 మందికి 624 మంది పరీక్షలకు హాజరుకాగా 100 మంది పరీక్షలు రాయలేదని అధికారులు తెలిపారు.

నాణ్యమైన ఇంటర్ విద్యకోసం
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్ లో
BiPC | M.P.C | M.E.C | C.E.C లో
చేరండి, మీ పిల్లలను చేర్పించండి
విశాలమైన భవనంలో చక్కటి క్లాస్‌రూమ్స్, ల్యాబ్స్, లైబ్రరి, ప్లేగ్రౌండ్స్
IIT / NEET / JEE మరియు EAPCET ల్లో కోచింగ్
డే-కం-రెసిడెన్షియల్
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్ళు
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
WHY WHAT HOW
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR College Code : 59369
Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway
Call: 8497999904/05, 9133377095/96

## ఆస్తులు కోల్పోయినవారికి పరిహారం ఇవ్వాలి

ఉప్పల్, మే 25 : రోడ్డు విస్తరణలో భాగంగా ఉప్పల్‌లో ఆస్తులు కోల్పోయిన యజమానులకు సమాన పరిహారం అందించాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పల్ రింగ్‌రోడ్డు నుంచి నారపల్లి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఉప్పల్ రోడ్డు విస్తరణలో చాలామంది ఆస్తులు కోల్పోయారని తెలిపారు. ఈ మేరకు భూపరిహారం చెల్లింపులో ఒకే రకంగా కాకుండా మూడు విధాలుగా చెల్లింపులు చేశారని తెలిపారు. దీనితో కొంతమంది నష్టపోయారని పేర్కొన్నారు. భూయజమానులకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, పూజల ప్రభాకర్, తిక్క ప్రకాశ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన భూయజమానులు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

శామీర్‌పేట, మే 25 : ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని శామీర్‌పేట తాసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, అలియాబాద్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. రైతులకు అవగాహన కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు సౌకర్యాలు, సంచులు, సమయానికి కొనుగోలు, డబ్బుల చెల్లింపులు చేపట్టాలన్నారు. కొనుగోలులో వచ్చిన ధాన్యం ఎంత, గోదాములకు తరలించిన ధాన్యం ఎంత, డబ్బులు చెల్లించినవారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఆర్ఐ కుమార్, డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, కంటం కృష్ణారెడ్డి, ఏఈవో రవి, రైతులు పాల్గొన్నారు.



అలియాబాద్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ యాదగిరిరెడ్డి

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, మే 25 : మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ మెట్రోఫీడర్ పరిధిలోని ప్రజాతంత్ర ప్రెస్, ఎల్ఐపీ బిల్డింగ్, మన ట్రస్టు, శ్రీసాయికాలనీ, మెట్రో రోడ్డు లేన్, నీలిమా ఆర్గానిక్స్, వీహెచ్ ఆగ్రో, వోక్స్‌వాగన్, పారిశ్రామిక ప్రాంతంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదన్నారు. ఫెర్రోకాస్ట్, చర్చికాలనీలేన్, మురుగన్ కంపెనీలేన్, అను ప్రింటర్స్, హైదరాబాద్ సెక్యూరిటీస్, మధు ఫుడ్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

చర్లపల్లి, మే 25 : కుషాయిగూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ రామకృష్ణ పేర్కొన్నారు. 11కేవీ పద్మావతి ఫీడర్ పరిధిలోని కుషాయిగూడ పారిశ్రామికవాడ, జిల్లా కోర్టు, పద్మావతి కాలనీ, కమల బిల్డర్స్, కుషాయిగూడ పోచమ్మ దేవాలయం, కుషాయిగూడ ప్రధాన రహదారి, పలు ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 11కేవీ కుషాయిగూడ ఫీడర్ పరిధిలోని నార్త్ కమలానగర్, టీఎస్ఐఐసీ కాలనీ, కుషాయిగూడ పారిశ్రామికవాడ, తులసీ వైద్యశాల, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 3గంటల వరకు, 11కేవీ ఎస్ఎన్ కాలనీ పరిధిలోని పారిశ్రామికవాడ క్యాంటీన్, సీతారాంనగర్, వేంకటేశ్వర స్వామి ఆలయం, శశికాంత్‌నగర్, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 4గంటల వరకు, 11కేవీ సాయిబాబా ఫీడర్ ఇసీఐఎల్ చౌరస్తా పరిధిలోని కుషాయిగూడ పోలీస్‌స్టేషన్, ఈసీఐఎల్ చౌరస్తా, జ్ఞానియా వైద్యశాల, ఈసీఐఎల్ పారిశ్రామికవాడ, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



## పేదలకు ఆర్థిక సాయం

ఘట్‌కేసర్,మే25 : పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రెండు కుటుంబాలకు పోచారం మున్సిపాలిటీలోని ఎస్‌వైఆర్ ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పక్షవాతంతో బాధపడుతున్న పోచారంలోని శివరాత్రి లింగస్వామికి రూ.20వేలు, నిరుపేద ఎస్.వెంకన్నకు రూ.10వేలు అందజేశారు. పోచారం గ్రామస్తులు, యువజన సంఘాల నాయకులు,ఎస్ఎస్ఆర్ టీం సభ్యులు ఆయనను అభినందించారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

కీసర, మే 25 : ప్రభుత్వ అసైన్డ్ భూములను కబ్జా చేసినా.. ఆ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కీసర తాసీల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. కీసర మండలంలోని పలు గ్రామాల్లో అసైన్డ్ భూముల్లో అక్రమకట్టడాలు, నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈ విషయంపై స్పందించిన తాసీల్దార్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో ప్లాట్లు చేసి ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా ప్లాట్లను విక్రయించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు జరిగినా, కట్టడాలు చేపట్టినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## నేడు భగవద్గీత అష్టావధానం

ఉప్పల్, మే 25 : ఉదయ కళానిధి ఆధ్వర్యంలో భగవద్గీత అష్టావధానం ఆదివారం ఉప్పల్‌లోని కరిగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న జయరాఘవ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శిఖా గణేశ్ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావుచే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీనివాస్, ఇంజమూరి శ్రీనివాసాచార్యులు హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే.. భక్తవిభావరి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

శామీర్‌పేట, మే 25 : సబ్సిడీపై విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి రమేశ్ కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శామీర్‌పేట మండలంలోని రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు జనుం, జీలుగ విత్తనాలు 60 శాతం సబ్సిడీపై సొసైటీలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకుని పొందవచ్చునన్నారు. జనుము 40 కేజీల బ్యాగు ధర రూ.3620 కాగా సబ్సిడీ పోగా రూ. 1448, జీలుగ 30 కేజీల బ్యాగు ధర 2790 కాగా సబ్సిడీపై రూ.1116కు రైతులు పొందవచ్చునన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు వేసిన తర్వాత 45 రోజులకు భూమిలో కలియదున్నడం వల్ల భూమి సారం పెరిగి పంట అధిక దిగుబడి ఇస్తుందన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

మల్కాజిగిరి, మే 25: ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. ఈ ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గోకుల్‌నగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ గౌడ్ ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలంటుకున్నాయి. వెంటనే కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంలో ఇంటిలోని వస్తువులు, నగుదు, 30గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు సర్టిఫికెట్లు కాలిపోయాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



వెంకటాపురం డివిజన్ గోకుల్‌నగర్‌లో అగ్నిప్రమాద వివరాలు తెలుసుకుంటున్న నాయకులు

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మల్లాపూర్, మే 25 : మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్‌లు డిమాండ్ చేశారు.

శనివారం వారు కాప్రా సర్కిల్, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏఐవైఎఫ్ బృందంతో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పల్ మండలంలో కేవలం 30 ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు, మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేశారని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు అడ్మిషన్ల కోసం వచ్చేవారికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ఏఐవైఎఫ్ నాయకులు ధర్మేంద్ర, సత్యప్రసాద్

## శిల్పారామంలో తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్

ఉప్పల్, మే 25 : ఉప్పల్ శిల్పారామంలో తెలంగాణ విద్యాసమితి ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని, అవగాహన సదస్సులో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో తారక్, రమేశ్, గణేశ్, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

మల్కాజిగిరి, మే 25: ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ వహీద్ (25) ప్రైవేటుగా ల్యాండ్ సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా వ్యసనాలతో పాటు బెట్టింగులలో డబ్బులు పెట్టాడు. ఇందుకోసం అప్పులు చేశాడు. బెట్టింగుల్లో డబ్బులు పోవడంతో పాటు మానసికంగా కృంగిపోయాడు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతోకలసి భోజనం చేసి తనగదిలో పడుకున్నాడు. ఉదయం బయటకు రాకపోవడంతో అనుమానంతో తండ్రి లోనికి వెళ్లిచూస్తే ఐరన్‌రాడ్‌కు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

## డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో అధికారుల తనిఖీలు



పలు డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. నిబంధనల ప్రకారం లేని కేంద్రాలను గుర్తించారు. నివేదికలు, రిజిస్టర్ నిర్వహణ, ఎంట్రీలు అంశాల్లో నిబంధనలు సరిగ్గా లేనివారిపై చర్యలు చేపట్టారు. ఉప్పల్‌లోని డయాగ్నోస్టిక్ సెంటర్, అల్ట్రాసౌండ్ యంత్రాలను సీజ్ చేశారు. నిబంధనలు పాటించని కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.టి.రఘునాథస్వామి, ఉప వైద్యాధికారి డా.ఎన్.నారాయణరావు, ప్రోగ్రాం అధికారి డా.చంద్రకళ, ఉప్పల్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.సౌందర్యలత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- ఉప్పల్

## కార్మికనగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

అక్రమ నిర్మాణాలను సహించబోమని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. శనివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని కార్మికనగర్, అరుంధతి నగర్‌లో అక్రమంగా నిర్మించిన ఇండ్లను రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



- జవహర్‌నగర్

## జాతీయ త్రోబాల్ టోర్నీలో తెలంగాణ



హైదరాబాద్, ఆట ప్రతినిధి: పాటియాలా(పంజాబ్) వేదికగా ఈ నెల 28 నుంచి మొదలయ్యే 29వ జాతీయ సబ్ జూనియర్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌నకు తెలంగాణ బాలుర, బాలికల జట్లను శనివారం ఎంపిక చేశారు. బాలుర టీమ్ కెప్టెన్‌గా సిద్ధార్థ్, బాలికల జట్టుకు రక్షిత నాయకత్వం వహించనుంది. జట్ల ఎంపికతో పాటు ప్లేయర్లకు ప్లేయింగ్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ యాదవ్, ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్, కిరణ్‌చారి పాల్గొన్నారు.

## ఏవీ కళాశాలలో కొత్త కోర్సులు

కవాడిగూడ, మే 25 : హైదరాబాద్ దోమలగూడలోని ఏవీ సైన్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ స్థాయిలో 4 కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రాజలింగం, కరస్పాండెంట్ కే. గౌతమి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలతో పాటు నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా ఈ కోర్సులు దోహదం చేస్తాయని వివరించారు. బీఏ జర్నలిజం, డాటా సైన్స్, బీకాం ఫైనాన్స్, బయోటెక్నాలజీ లాంటి కోర్సులను విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అందుబాటులోకి తీసుకురానున్నదని తెలిపారు. ఈ నాలుగు కోర్సులకు సంబంధించి దోస్త్ నోటిఫికేషన్‌లో ఉన్నాయని అన్నారు. విద్యార్థులు జాగ్రత్తగా గమనించి కోర్సులను ఎంచుకోవాలని కోరారు.

**PUBLIC NOTICE**

It is hereby informed that I, Smt. Pallavi Gyanesh Kumar @ Smt. Pallavi Thakur, W/o. Gyanesh Kumar T.V., D/o. Late T.Narayan Singh is the lawful owner and possessor of the Plot bearing No. 12 & 13 admeasuring 267 Sq.yrds. or 233.21 Sq.mtrs. in Survey No. 387 part of ESWARAIAH ENCLAVE Phase II, situated at DAMMAIGUDA, H/o. NAGARAM Village, Gram Panchayat DAMMAIGUDA, KEESARA Mandal, RANGA REDDY District (Now Medchal-Malkajgiri District). In the month of March, 2024 I visited my mother's house in Nagaram and on 22-03-2024 in the evening hours, I visited my above mentioned Plot in passenger auto to show the Plot to one of my friend with an intention to dispose of the Plot and I was carrying my plot's original purchase Document i.e., Sale Deed bearing Doc.No. 289/2013, Regd. at S.R.O. Keesara and link documents. On my way back home I visited Pochamma Temple at Nagaram and my child aged one year was crying continuously so I was in a hurry to return to my mother's home then I got busy packing the luggage as I had to leave for Bengaluru next day by flight at afternoon 02:30 but unfortunately I misplaced the said documents during transit but I was unaware of its misplacement. Now three days back i.e., on 20-05-2024 I again came to visit my mother's house and on next day when I checked for the above documents, it was missing and immediately I searched for it but despite my best efforts and thorough search, I am unable to locate the said documents. All my efforts to recover the documents have been exhausted but in vain and now I realised that I lost my original purchase Document i.e., Sale Deed bearing Doc.No. 289/2013 and link documents during transit on 22-03-2024. Any person/s having found the above mentioned documents, requested to return to me by contacting on below given contact details and will be rewarded.

SMT. PALLAVI GYANESH KUMAR
C-8-312, Sanghamithra Enclave, Shilpa Nagar,
Nagaram - 500 083, Cell: 9493404242.